


నేలకొండపల్లిలోని బిసి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి




# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం । 06 । ఫిబ్రవరి । 2023 । పేజీలు : 8


# పొంగులేటి అనుచరులపై వేటు

**బిఆర్ఎస్ క్రమశిక్షణా చర్యలు**
**వైరా నియోజకవర్గం నుండి మొదలు**
**ఇంకా తేలని పొంగులేటి నిర్ణయం**

**ఖమ్మం, ఫిబ్రవరి 5(మనం బ్యూరో) :** పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులపై వేటు పడింది. బిఆర్ఎస్ క్రమశిక్షణా చర్యలకు పూనుకుంది. పార్టీ నిబంధలనకు భిన్నంగా వ్యవహరించారంటూ బిఆర్ఎస్ నాయకులు పొంగులేటి అనుచరులను సస్పెండ్ చేశారు. అదే సందర్భంలో ఆత్మీయ సమ్మేళనాలు అంటూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంకా దూకుడు పెంచారు. తను ఏ పార్టీలో చేరతారనేది మాత్రం ఇంకా ప్రకటించలేదు.

ఆత్మీయ సమ్మేళనాలలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఎం కేసీఆర్‌పై విమర్శలు పెంచారు. ఈ నేపథ్యంలో అనుమతి లేకుండా సమ్మేళనాలకు హాజరవుతున్నారంటూ కొంతమంది నాయకులపై బిఆర్ఎస్ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ముఖ్యంగా వైరా నియోజకవర్గం నుండి ఈ చర్యలు ప్రారంభమయ్యాయి. గత ఎన్నికల్లో ఇక్కడి అధికార పార్టీ అభ్యర్థిని ఓడించడానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బహిరంగంగా పని చేశారనే విమర్శలు ఉన్నాయి. ఇండింపెండెంట్ అభ్యర్థి గెలుపులో కీలక పాత్ర పోషించిన పొంగులేటి ఎన్నికల అనంతరం ఎంఎల్ఏను టిఆర్ఎస్‌లో చేర్పించారు. ఇటీవల సిపిఐకి రాజీనామా చేసిన విజయబాయి పొంగులేటి గ్రూపులో చేరారు. తన తరుపున నుండి వైరాఅభ్యర్థిగా ఆమె పేరును పొంగులేటి ప్రకటించారు. ఇప్పుడా వైరా నియోజకవర్గం నుండి పొంగులేటి అనుచరులపై వేటు పడడం గమనార్హం. నియోజకవర్గంలోని వైరా, కారేపల్లి, జూలూరుపాడు, కొణిజర్ల మండలాల్లో కొంతమంది నాయకులపై బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సస్పెండ్ చర్యలకు పూనుకున్నారు.

**ఇంకా తేలని పొంగులేటి నిర్ణయం**



ఏ పార్టీలో చేరతానేది పొంగులేటి ఇంకా ప్రకటించలేదు. అయినా ఆత్మీయ సమ్మేళనాలు అంటూ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు పెంచారు. తన అనుచరుల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపుతూ పొంగులేటి సమ్మేళనాలు జరిపిస్తున్నారు. అయినా ఏ పార్టీలో చేరతానేది ఇంకా ప్రకటించలేదు. తొలుత బిజెపి అనుకున్నా ఆ తర్వాత వాయిదా పడింది. కాంగ్రెస్‌లో చేరతానే ప్రచారం ఊపందుకుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజా పునాది ఉన్న కాంగ్రెస్లో చేరితే రాజకీయ ప్రయోజనం ఉంటుందనే ఆయన అనుచరుల అభిప్రాయం మేరకు పొంగులేటి బిజెపిలో చేరకుండా ఉండానే ఊహగానాలు వినిపించాయి. మొత్తంగా ఆత్మీయ సమ్మేళనాలతో పేరుతో పర్యటిస్తున్న పొంగులేటి ఇప్పుడు తన అనుచరులపై బిఆర్ఎస్ వేటు వేయడంపై ఎలా స్పందిస్తారనేది ఉత్కంఠగా మారింది.



# మన అస్తిత్వ సాధనే నిజమైన స్వాతంత్ర్యం

**– కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఓల్గా స్పష్టీకరణ...**

**ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** తండ్రి,భర్త,కొడుకు కొడుకులపై ఆధారపడకుండా స్త్రీ తన జీవితాన్ని తాను తీర్చిదిద్దుకోగలగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం పొందినట్లని కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత ఓల్గా పేర్కొన్నారు. స్థానిక యన్.యస్.పి కాలనీలోని టెండర్ రూట్స్ పాఠశాలలో పారుపల్లి.ఝాన్సీరాణి ఆదివారం జరిగిన 'ఓల్గాతో ఓ సాయంకాలం' కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తన రచనా వ్యాసంగం అంతా స్త్రీ జాతి అన్ని బంధనాల నుండి విముక్త కావటమనే అంశం చుట్టూ తిరిగిందంటూ స్త్రీలు తలచుకుంటే ప్రపంచ గమనాన్నే మార్చగలరన్నారు. పారుపల్లి ఝాన్సీ మాట్లాడుతూ దశాబ్దాల పోరాటంతో మాత్రమే ఈ రోజు స్త్రీ తనను తాను గెలిపించుకోగలిగిందని,ఇంకా కొన్ని అంశాల్లో స్వేచ్ఛ సాధించాల్సి ఉందన్నారు.అందుకై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుభాషిణి, ఫణి మాధవి, గాజుల భారతి, సుచరిత, జయశ్రీ, జ్యోతి, జిగీష, ఉష, రాధ, తేజస్వి తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి నవజీవన ప్రియ ఆహ్వానం పలుకగా మామిల్లపల్లి లక్ష్మి వందన సమర్పణ చేశారు. జాషువా సాహిత్య వేదిక అధ్యకులు మువ్వా శ్రీనివాసరావు, కార్యదర్శి పగిడిపల్లి.వెంకటేశ్వర్లు రవిమారుత్ తదితరులు పాల్గొన్నారు.




# అంతర్ రాష్ట్ర నాటకోత్సవాలు ప్రారంభం

**– భద్రాద్రిలో మూడు రోజులు పండుగ వాతావరణం**

**భద్రాచలం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర నాటకోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయు. ప్రారంభోపాన్యాసంలో పలువురు వక్తలు మాట్లాడుతూ... గత 23 సంవత్సరాలుగా భద్రాద్రి కళాభారతి సంస్థ నిర్వాహకులు అల్లం నాగేశ్వరరావు, నరసింహారావుల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో అంతర్ రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలు నిర్వహించడం భద్రాద్రి ప్రజలు గర్వించదగ్గ విషయం అని అన్నారు. నాటకాలకు ఆదరణ తగ్గుతున్న నేటి కాలంలో కళలకు, కళాకారులకు ప్రాణం పోసే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షించ తగ్గ విషయం అని అన్నారు.

ఆదివారం ప్రారంభం అయిన ఈ నాటకోత్సవాలు మరో రెండు రోజులు ఈనాతకోత్సవాలు పండగ వాతావరణం సంతరించుకొనున్నాయి.

# మృతులకు మాజీ ఎంపీ పొంగులేటి నివాళులు

**ఇల్లందు/కొత్తగూడెం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన లగడపాటి రమేష్ తండ్రి చనిపోగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం నివాళ్లర్పించారు. అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గం కొయ్యగూడెంకు చెందిన కోరం సురేందర్ తల్లి చనిపోగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు కూడా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళ్లర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వూకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి తదితరులు ఉన్నారు.





**కొత్తగూడెం నియోజకవర్గంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ప్రశాంతినగర్ లో పోతురాజు, ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో, పాల్వంచలోని దమ్మపేట సెంటర్లో అయ్యప్ప దేవాలయంలో జరిగిన విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో, పాల్వంచ సుగుణ గార్డెన్స్లో జరిగిన ఓ వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. చంచుపల్లిలోని పెనుగడపలో బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట వూకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, తుళ్లూరి బ్రహ్మయ్య, నాగేందర్ త్రివేది, కొత్వాల శ్రీను, మైనారిటీ నాయకులు గౌస్ భాయ్, చీకటి కార్తీక్, జానకీరెడ్డి, కాల్వ భాస్కర్, ఇజ్జగాని రవిగౌడ్, శివా రెడ్డి, చింతా నాగరాజు, చారి, బి. శ్రీను, సత్యనారాయణ రెడ్డి, ఆయూబ్ ఖాన్, దుర్గారాశి సతీష్, ఎం.వి. రెడ్డి, రాము, ఆడపా నవీన్, నిరంజన్ రెడ్డి, పండు, ఘంటసాల దుర్గారావు, రావుల చిన్న, రాము, రమేష్, రవి తదితరులు ఉన్నారు.

# వైరా నియోజకవర్గంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



**వైరా, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొణిజర్లలో బోడపోతుల బాబు మనుమని అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వైరాలోని శాంతినగర్ లో పమ్మి ముత్యాలు మనుమరాలు-మనుమడు ఓణీల-పంచెకట్టు వేడుకలో పాల్గొన్నారు. ఏన్కూరులోని హిమాంనగర్లో జరిగిన సహస్విత రాథోడ్ అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని దీవించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. జూలూరుపాడు మండలంలోనూ పొంగులేటి పర్యటించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాయి, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, లేళ్ల వెంకటరెడ్డి, గుమ్మా రోశయ్య, రాయల పుల్లయ్య, ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, సర్పంచ్ లు పరికపల్లి శ్రీను, రంగు సత్యనారాయణ, సిలవమ్మ, కన్నెగంటి రావు, కొనకంచి మోషే, గడల నరేందర్ నాయుడు, తుమ్మలపల్లి శ్రీను, మోరంపుడి ప్రసాద్, చల్లగుండ్ల సురేష్, తేజావత్ మదన్, ధార రాజశేఖర్, మిట్టపల్లి నాగి, శేఖర్, సురభి వెంకటప్పయ్య, షేక్ జాన్ పా షా, ఊటుకూరి రంజిత్, ధరావత్ రాంబాబు, ఇటికల మురళి, డేవిడ్, గిద్దగిరి సత్యనారాయణ, ఇమ్మడి తిరుపతి రావు, సర్పంచ్లు అజ్మీరా నరేష్, స్రవంతి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమోతు శివకుమార్, ముక్తి వెంకటేశ్వర్లు, స్వర్ణ ప్రహ్లాదరావు తదితరులు ఉన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ పొంగులేటి

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** పాల్వంచలోని దమ్మపేట సెంటర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని దర్శించారు. దేవాలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ అభివృద్ధి కొరకు 5 లక్షల రూపాయలు విరాళంగా దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు అనంతరం సుగుణ గార్డెన్ లో జరుగు ఓ వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు



## మద్దులపల్లి సిపిఎం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** మద్దులపల్లి గ్రామంలో స్థానిక సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ,పాలేరు నియోజకవర్గ బాధ్యులు బండి రమేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ కర్లపూడి సుభద్ర హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో లైబ్రరీ నిర్మించడానికి అనుమతులు మంజూరు చేయాలని, 40 సంవత్సరాల క్రితం నిర్మించిన కాలనీ శిధిలావస్థకు చేరిందని వాటి స్థానంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు నిర్మించాలని, సరిహద్దు గ్రామాలకు తారు రోడ్డు నిర్మించాలని, కళ్యాణ మండపానికి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిరాహార దీక్షకు పొన్నేకల్లు, తల్లంపాడు,తెల్దారుపల్లి గ్రామాల సిపిఎం నాయకులు కార్యకర్తలు మద్దతు తెలిపారు.



# ఎస్సీ, బిసి కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే కందాళ

**– సమస్యలపై గోడు వినిపించిన కాలనీవాసులు**
**– తక్షణమే పరిష్కరించాలని వినతి : స్పందించిన ఎమ్మెల్యే**
**– సమస్యల పరిష్కారంపై హామీ**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని ఎస్సీ బీసీ కాలనీని ఆదివారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి సందర్శించారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే తమ కాలనీకి రావడంపై కాలనీవాసులు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. ప్రతిసారి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ, చనిపోయిన బాధిత కుటుంబాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం, ఇతర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకి పరిమితమయ్యే తమ ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకునేందుకు రావడం పట్ల అక్కడి ప్రజలు పలు రకాలుగా చర్చించుకోవడానికి దారితీసాయి, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే జనానికి మరింత చేరువేందుకు చేస్తున్న ప్రయత్నాలలో భాగమంటూ కొంతమంది చర్చించుకోవడం గమనార్హం, ఏది ఏమైనా తమ కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కాలనీవాసులు స్వాగతిస్తూ గత అనేక ఏళ్లుగా కాలనీలో తాము ఎదుర్కొంటున్న సమస్యలపై తమ గోడు వినిపించారు. కాలనీ ఏర్పాటు నుండి నేటి వరకు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న మొత్తం 21 రహదారులలో కేవలం ఒక రహదారి మాత్రమే ఇటీవల సిసి రోడ్డుగా నిర్మాణం చేశారని అది కూడా నాసిరకంగా ఉండడంతో రహదారిపై నడవాలంటేనే వాహనాలపై వెళ్లాలంటేనే తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నమన్నారు. మిగిలిన 20 రహదారులు సక్రమంగా లేకపోవడంతో పాటు సైడ్ డ్రేయిన్ నిర్మాణం చేయకపోవడంతో వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరి దోమలు, ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. దీనివల్ల రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ నుండి విద్యుత్ అధికారులు లెవెన్ కె.వి విద్యుత్ వైర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తుండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయంతో బిక్కు బిక్కు మంటూ రోజులు గడుపుతున్నామన్నారు. కాలనీకి దగ్గరలో స్మశాన వాటిక లేకపోవడంతో దహన సంస్కారాలకు సుదూర ప్రాంతానికి వెళ్లలేక అవస్థలు పడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి కాలనీలో తాము ఎదుర్కొంటున్న రహదారుల సమస్యలను పరిష్కరించాలని, 11 కెవి విద్యుత్తు లైను తొలగించాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, శిధిలావస్థకు చేరుకున్న అంగన్వాడీ భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. కాలనీవాసుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పిలిచి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారిని ఆదేశించడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందించేందుకే కృషి చేస్తున్నామన్నారు. నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిధుల నుండి పది కోట్ల రూపాయలతో గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, తహసీల్దార్ ధార ప్రసాద్, ఎంపీడీవో కే జమలారెడ్డి, స్థానిక సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి, బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, సిడిసి ఛైర్మన్ నెల్లూరి లీలా ప్రసాద్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నంబూరి సత్యనారాయణ, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి, రాయపూడి శ్రీనివాసరావు, భాజ నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరు విడుదల

- బీడు భూములకు జలకళ
- రైతు కళ్లలో ఆనందం పరవళ్లు తొక్కుతున్న గంగమ్మ
- డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు గోపాల్ కృష్ణ



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** ఎన్నో ఏళ్లుగా నిత్యం కరువుతో అల్లాడుతున్న కరువు కి కేరాఫ్ గా నిలిచిన తిరుమలాయపాలెం మండలంలో కనీస నీటి సౌకర్యం లేక సాగుకు పనికిరాకుండా ఉన్న బీడు భూములు నేడు పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సరికొత్త రూపురేఖలు సంతరించుకోబోతున్నాయని కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాల్ కృష్ణ అన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చావా వేణుగోపాల్ కృష్ణ శనివారం భక్తరామదాసు ఎత్తిపోతలపథకం ద్వారా మండలంలోని కొక్కిరేణి,ఎర్రగడ్డ,గోపాల పురం,తిమ్మక్క పేట గ్రామాల చెరువులకి నీరు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు కోసం వాన చినుకుల పై ఆధారపడిన రైతుల కళ్ళలో ఆనందం వెల్లివిరిసేలా సాగుకు ఉపయుక్తంగా అన్ని చెరువులు,కుంటలకు నీరు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.దీంతో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించాలన్న సిఎం కేసీఆర్ లక్ష్యం నెరవేరబోతుందని గుర్తు చేశారు.బీడు భూములకు సాగునీటి సౌకర్యం కల్పించిన అపర భగీరథుడుగా పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి కర్షకుని మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని చావా వేణుగోపాల్ కృష్ణ చెప్పారు.ఈ సందర్భంగాగ్రామస్తులు,రైతులతో కలిసి కందాళకి కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా తొలుత సర్పంచ్ గంట నిర్మల కృష్ణ,సోసైటి డైరెక్టర్ చావా విజయలక్ష్మి వెంకట్రావు పసుపు,కుంకుమతో కొబ్బరికాయ కొట్టి హారతి గంగమ్మ కి హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, ఉప సర్పంచ్ సిరిగద్దె.ఉపేందర్, మండల బి ఆర్ ఎస్ నాయకులు చావా వెంకటరావు,గద్దల.వెంకటేశ్వర్లు,గద్దల. విజయకుమార్ మన్నేపల్లి, జనార్దన్, చావా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి గూటికి విజయబాయి

- రోజురోజుకి బలపడుతున్న శీనన్న వర్గం
- వైరా నుంచి మన వర్గ అభ్యర్థిగా విజయబాయి పోటీలో ఉంటుంది
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- శీనన్నతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం
- విజయబాయి

**ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం బ్యూరో) :**

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రోజురోజుకి పొంగులేటి శీనన్న వర్గం బలపడుతుంది. తాజాగా వారం రోజుల క్రితం సీపీఐ పార్టీ పదవులకు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వైరా నియోజకవర్గానికి చెందిన విజయబాయి పొంగులేటి గూటికి చేరింది. ఖమ్మంలోని శీనన్న క్యాంపు కార్యాలయంలో ఆమె అనుచర వర్గంతో ఆదివారం పొంగులేటి తీర్థం పుచ్చుకుంది. దీంతో మాజీ ఎంపీ వర్గం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మరింత బలపడినట్లయింది. చేరిక అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రవేశించింది మొదలు తనకు వైరా నియోజకవర్గంతో అవినాభావ సంబంధం ఉందని విజయబాయి చేరికతో ఆ అనుబంధం మరింత బలపడిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ వర్గ అభ్యర్థిగా విజయబాయి పోటీలో ఉంటుందని తెలిపారు. వామపక్ష భావజాలం కలిగిన సీనియర్ నేత ధర్మన్న కుమార్తె తమ వర్గంలోకి రావడం హర్షించదగిన పరిణామన్నారు. వైరాలో తమకున్న బలమైన క్యాడర్ ద్వారా విజయబాయిని గెలిపించుకుంటామన్నారు. అనంతరం విజయబాయి మాట్లాడుతూ శీనన్నతో కలిసి పనిచేసే అవకాశం రావడం నిజంగా తన అదృష్టమని పేర్కొన్నారు. ఇరవై రోజుల క్రితం శీనన్నను కలిసినప్పుడే ఎంత త్వరగా ఆయన గూటికి చేరాలని ఆరాట పడినట్లు తెలిపారు. తనపై నమ్మకముంచి తన వర్గ అభ్యర్థిగా వైరాలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్న పొంగులేటికి రుణపడి ఉంటానన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, వైరా మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గుమ్మా రోశయ్య తదితరులు ఉన్నారు.

**ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన :**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బురహాన్ పురంలో జరిగిన దుద్దుకూరి వెంకటేశ్వర్ల నూతన గృహప్రవేశ వేడుకలో, కృష్ణ గెస్ట్ హౌస్ దగ్గర ప్రవీణ్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, తాళ్లూరి రాము, మియాభాయ్, అల్లీపురం నాగేశ్వరరావు, తోట ప్రసాద్, కొంగర జ్యోతిర్మయి, బోడా శ్రావణ్, యువనేత గోపి, మొగిలిచర్ల సైదులు, బాణాల ఆదిత్య తదితరులు ఉన్నారు.



# నేడు అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**

అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 6న సోమవారం దమ్మపేట మండలంలోని నెమలిపేట మైదానంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

# సత్తెమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

- సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**

ఎంతో మహిమ విశిష్టత కలిగిన సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం - చెరుకుపల్లి - జగన్నాధపురం గ్రామాల నడుమ వేంచేసి ఉన్న సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన తిరునాళ్ల మహోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి పూర్ణకుంభంతో మేళతాళాలతో ఆలయ సభ్యులు స్వాగతం పలికారు. సత్తెమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. అనాది కాలం నుండి సరిహద్దు గ్రామాల ప్రజలు ఇలవేల్పుగా అమ్మవారిని పూజిస్తూ, మహోత్సవాలను నిర్వహించడం భక్తి భావాన్ని చాటుతుందన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి



**దమ్మపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మహా ప్రభు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మా గురించి కూడా కొద్దిగా పట్టించుకోండి గ్రామ పంచాయతీ వర్కర్స్ దమ్మపేట మండలం 31 గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం దమ్మపేటలో పందేటి చెన్నారావు అధ్యక్షా జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొంతమంది కార్మికులను వేరువేరుగా చూస్తున్నారని గ్రామపంచాయతీ వర్కర్స్ చాలి చాలని వేతనాలతో జీవనం వెళ్లబుచ్చుతున్నారని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పంచాయతీ కార్మికులు గొడ్డు జాకిరి చేస్తున్నారని కానీ వారికి వేతనాలు పెంచట్లేదని 8500 6000 4000 ఇస్తూ వారి చేత గోడు చాకిరి చేయించుకుంటున్నారని తక్షణం రేపు ఆరో తారీకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని ఆ బడ్జెట్లో గ్రామపంచాయతీ కార్మికులు వేతనాలు గురించి కూడా బడ్జెట్లో పెట్టాలని లేనియెడల 12వ తారీకు అసెంబ్లీ ముగింపు సమావేశాల సందర్భంగా రాష్ట్ర పంచాయతీ కార్మికులు సమ్మెబాట పడతారని ముఖ్యమంత్రి గారు ఒక్కసారి పంచాయతీ కార్మికుల గురించి ఆలోచించాలని వారికి ఎతనాలు పెంచి వారికి ఆరోగ్య భద్రత కల్పించాలని వారికి బీమా సౌకర్యం కల్పించాలని నెల నెల ప్రభుత్వా నేరుగా కార్మికుడికి వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు బడ్జెట్లో పంచాయతీ కార్మికుల వేతనాల గురించి లేనియెడల ఎల్లుండి ఎనిమిదో తారీఖున స్థానిక దమ్మపేట మండల పరిషత్ కార్యాలయం ముందు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధర్నా చేస్తామని ఆరో తారీకు బడ్జెట్లో పంచాయతీ కార్మికులు ఊసే లేకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలిపినారు ఈ కార్యక్రమంలో పెంకి ప్రభాకర్ ఆకుల వెంకటేశ్వరరావు గోదా నాగేశ్వరరావు చిన్న గొర్రెపాటి బసవయ్య పేరు మల్ల రాంబాబు సింగ్ అన్నవరం నాగు మోహనరావు నరసమ్మ యశోద తదితర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందుల్లో ఖమ్మం పట్టణ చిత్రకారుల కుటుంబాలు

**ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** జనవరి 5 ఖమ్మం పట్టణంలోని పేరుగాంచిన చిత్రకారులు అనేకమంది ఉన్నారు గతంలో ఖమ్మం పట్టణాన్ని వాల్ పెయింటింగ్స్ వేసి ఖమ్మం పట్టణాన్ని అనేక చిత్రాలతో తీర్చి దిద్దిన ఘనత ఖమ్మం చిత్రకారులకు ఉంది తెలంగాణ వాల్ ప్రాజెక్టులో ఖమ్మం పట్టణ చిత్రకారులకు అవార్డు కూడా దక్కింది కానీ ఈ రోజుల్లో ఖమ్మం పట్టణంలో 100 మందికి పైగా పెయింటింగ్ ఆర్టిస్టుల చిత్రకారులు ఉన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ ఆర్టిస్ట్ కి చేతినిండా పని లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ముల్గే నక్క మీద తాటిపండు పడ్డచందాగా చిత్రకారుల కుటుంబాలు పరిస్థితి అగమ్య గోచరంగా తయారయింది చిత్రకారులు ఆవేదన చెందుతున్నారు ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వాలు గానీ స్వచ్ఛంద సంస్థలు గాని పారిశ్రామికవేత్తలు గాని తోటి వారికి సేవా దృక్పథంతో పని కల్పించి ఆదుకోవాలని చిత్రకారులు కుటుంబాలు ముక్తకంఠంతో కోరుతున్నారు గతంలో ఖమ్మం పట్టణంలో నగరపాలక సంస్థ గోడల మీద పెద్ద పెద్ద బొమ్మలు వేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు ఈ తరుణంలో నూతన టెక్నాలజీ ఫ్లెక్సీల ప్రిం టింగ్ లతో చిత్రకారులకు పని లేకుండా పోయింది లోకల్ లో ఉన్న





ఆర్టిస్టులను కాకుండా హైదరాబాద్ నుండి నూతన టెక్నాలజీ అంటూ బయట ఆర్టిస్టులను తీసుకొచ్చి ప్రభుత్వ కార్యాలయాలు బిల్డింగులు ప్రహరీ గోడలపై చిత్రాలు వేయించడం ఇది ఎంతవరకు సబబు ప్రభుత్వ అధికారులు గమనించాలి ఈ తరుణంలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, ఖమ్మం కార్పొరేషన్ మేయర్, ఖమ్మం పట్టణ రాజకీయ ప్రముఖులు ఖమ్మం పట్టణంలో ఉన్న ఆర్టిస్టులకు ప్రభుత్వ కార్యాలయంలో పెయింటింగ్ చిత్రాలు వర్క్ కల్పించి చిత్రకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఆర్టిస్టుల చిత్రకారులు కోరుతున్నారు అయితే రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలలో మన ఊరు మనబడి పెయింటింగ్స్ చిత్రాల వర్కు ఖమ్మం లో ఉన్న ఆఫీసులకే ప్రాధాన్యత ఇవ్వాలని పెయింటింగ్ వరక్స్ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం పెయింటింగ్స్ తో కూడిన చిత్రలేఖన పెయింటింగ్స్ పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి నగరపాలక కమిషనర్ దృష్టి సారించాలని చిత్రకారులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గవర్నర్ కార్యాలయంలో ఆధారాలతో కూడిన వినతి పత్ర సమర్పణ



**ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని న్యాయవాద దంపతులైన మోజెస్ క్రిష్టఫర్ అనురాధ దంపతులపై అమానుషంగా జరిగిన భౌతిక దాడి విషయములో ప్రధాన నిందితుడైన సిపిఐ పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ మరియు అతని అనుచరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఈరోజు రాజ్ భవన్ లో గల గవర్నర్ కార్యాలయంలో సిడి పెన్ డ్రైవ్ లతో కూడిన వినతి పత్రాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు కన్వీనర్ గుంతేటి వీరభద్రం కో కన్వీనర్ బద్రు నాయక్ షేక్ అబ్దుల్ రహమాన్ పెరుగు వెంకటరమణ యాదవ్ పద్మాచారి ఆర్పిఐ పార్టీ ఖమ్మం నల్గొండ జిల్లాల ఇంచార్జ్ నకరికంటి సంజీవరావు మాల మహానాడు నాయకులు దాసరి శ్రీనివాస్ గుండెపోగు అఖిల్ విశ్రాంత ఆఫీసర్ ఫిరంగి రామదాసు ,మహిళా నాయకులు శ్రీమతి ఉపేంద్ర నాయక్ ,శ్రీమతి రమ్య ,షేక్ మస్తాన్, దొడ్డ శ్రీనివాసరెడ్డి ,బేడ బుడగ జంగాల తెలంగాణ రాష్ట్ర సేవా సమితి అధ్యక్షులు ఎదురు గట్ల చిట్టిమల్లు ,తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ నామ పరామర్శలు – ఆశీర్వాదాలు

## – ఆలయాల్లో ప్రత్యేక పూజలు

## – వాడవాడలా ఘన స్వాగతం

**ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం బ్యూరో) :**
బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం జిల్లా ఖమ్మం, వైరా, కొణిజర్ల, మధిర , నేలకొండపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధిర లో శ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరిగిన ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు , పుర ప్రముఖులు పెద్ద ఎత్తున ఎదురేగి నామ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు.తర్వాత మధిర లో పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుతో పాటు మొండితోక లతా జయకర్, వంకాయలపాటి నాగేశ్వరరావు, కె. నరేందర్ రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, అప్పారావు, భాస్కర్ రెడ్డి, పల్లబోతుల వెంకటేశ్వర్లు, ఆవుల రామకృష్ణ, తాళ్లూరి హరీష్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





వైరాలో పర్యటన :
తర్వాత అక్కడి నుంచి వైరా క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలసి పాల్గొన్నారు. అనంతరం వైరాలో దాసాంజనేయ ఆలయాన్ని సందర్శించారు. అనంతరం వాసవీ కల్యాణ మండపంలో, శాంతి నగర్ లో పిల్లలను ఆశీర్వదించారు . పల్లిపాడులో కౌన్సిలర్ దనేకుల వేణు ఇంటికెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల వేణు తండ్రి మరణించిన సంగతి తెలిసిందే. అనంతరం కొణిజర్లలో బోడపోతుల వెంకటేశ్వర్లు ( బాబు ) ఇంటికెళ్లి ఆయన మనవడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాములు నాయక్, పార్టీ నాయకులు బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, పోట్ల శ్రీను, చిరంజీవి, చెరుకుమల్లి రవి, ఏలూరి శ్రీనివాసరావు, దేరెంగుల బ్రహ్మం, కృష్ణ, పాసంగులపాటి శ్రీనివాసరావు, పొగుల శ్రీను, కొలిపాక వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా నుంచి ఎస్. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పాపారావుకు ఓదార్పు :
ఇటీవల తల్లిని కోల్పోయిన ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శీలం పాపారావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, నామ ఓదార్చారు.పాపారావు తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు.

**నాచేపల్లిలో నూతన జంటకు ఆశీర్వాదం :**
నేలకొండపల్లి మండలం నాచేపల్లిలో నల్లాని నరసింహారావు – మంగమ్మ కుమారుడి వివాహాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన రిసిప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దండా పుల్లయ్య, నల్లాని నరసింహారావు, మల్లికార్జున్, రమ్య, మంకెన వెంకటేశ్వరరావు, మంకెన అజయ్, కర్నాటి భానుప్రసాద్, నర్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గో కళ్యాణం



**దమ్మపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో అంగరంగ వైభవంగా గో కళ్యాణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పురవీధుల్లో గోమాతను బసవయ్యను ఘనంగా ఊరేగించారు ఆదివారం ఉదయం హోమాలు పూజా కార్యక్రమాలతో పాటు ఘనంగా గో కళ్యాణం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పాల్గొని కళ్యాణ వేడుకను కనులారా చూసి తరించారు ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ విజయ మారుతి శర్మ మాట్లాడుతూ లోక కళ్యాణ అర్థం ఈ గోకల్యాణాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం మహిళ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** ఖమ్మం కస్బాబజార్ శ్రీగురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిత్య చెవి , ముక్కు , గొంతు , థైరాయిడ్ వైద్యశాల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఎస్.వి.వి.వి. ఆదిత్య కుమార్ 52 మందికి చెవి , ముక్కు , గొంతు థైరాయిడ్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో గురుపాదుకా పీఠం ట్రస్ట్ చైర్మన్ ఉరిమెళ్ల కృష్ణ ప్రసాద్ , డాక్టర్ నందనందన్ , డాక్టర్ అశోక్ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార , సుడా డైరెక్టర్ షేక్ ముక్తార్ , ట్రస్టీలు ఉరిమెళ్ళ లక్ష్మి ,వినోదమ్మ, సింధుజ , శ్రీజ మరియు ట్రస్ట్ సభ్యులు జయంతి సుగుణమ్మ , సోమ నాగేశ్వరమ్మ ,సోమ నాగరాజు, కొమ్మోజు భారతి , కొత్తపల్లి ధనమ్మ , లక్ష్మీదేవి , ఉమాదేవి , సుగ్గల రాజారావు , పొట్టి మూర్తి జనార్ధన్ , అంగన్వాడీ టీచర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు . అనంతరం పేదవారికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు .

## 'మట్టిలో మాణిక్యం' లాన్ టెన్నిస్ లో గోల్ మెడల్ విజేత

# 'ముక్తి మశ్రేఖ'

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 5 (మనం ప్రతినిధి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో గుట్టల నడుమ ఉన్న గిరిజన (ఆదివాసి) పల్లె 'నల్లబండ బోడు' గ్రామానికి చెందిన 'ముక్తి మశ్రేఖ' చిన్నతనం నుండే క్రీడల పట్ల ఆసక్తి కనపరుస్తూ, తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అంచెలంచలుగా సత్తా చాటుతూ, పాఠశాలల, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో, రాణిస్తూ బంగారు పతకం సాధించింది.

**– నేపథ్యం.....**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ మండలమైన జూలూరుపాడు మండల కేంద్రానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న పూర్తి ఆదివాసి పల్లె నల్లబండబోడు గ్రామానికి చెందిన, ముక్తి బక్కులు, తిరుపతమ్మల మనుమరాలు 'ముక్తి మశ్రేఖ' ఏకలవ్య పాఠశాలలో విద్యనభ్యసిస్తూ, దినదినప్రవర్ధమానం చెందుతూ 'లాన్ టెన్నీస్ 'లో ప్రతిభ కనబరుస్తోంది. అసలే 'ఆదివాసి పల్లె' సరైన రహదారి సౌకర్యం కూడా లేదు. దీనికి తోడు నిరక్షరాస్యత. అయినా కూడా తమ సంతానం తమలా ఉండిపోకూడదని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా తమ సంతానం చదువుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే కాంక్షతో పిల్లలను విద్యాభ్యాసం వైపు మళ్ళించారు. రెండెకరాల సేద్యం... నీటివసతుంటేనే పంట ... కూలో నాలో చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితుల్లో కొడుకు, ప్రస్తుత నల్లబండబోడు (ప్రస్తుతం 55 ఇండ్లు 137 ఓట్లు తెలంగాణ రాష్ట్రంలోనే ఒకటైన అతి చిన్న పంచాయతీ) సర్పంచ్ ముక్తి నరసింహారావు ను చదివించాడు.. ఆర్థిక పరిస్థితులు కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో నరసింహారావు చదువు మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. కానీ తన తండ్రిలా, తనలా తమ సంతానం ఉండకూడదని, వారు చదువులోనూ క్రీడల్లోనూ రాణించాలని ఉద్దేశంతో తాము కష్టపడుతూ పిల్లలను వృద్ధులకు తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.

– సరైన రోడ్డు కూడా లేదు.... ఊ
తామున్న పరిస్థితుల్లో జూలూరుపాడు నుండి చంద్రుగొండ వెళ్లే రహదారిలో, అనంతారం నుండి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో పూర్తిగా గుట్టల నడుమ, సరైన రహదారి సౌకర్యం లేకుండా, ఒకప్పుడు దశాబ్దాల క్రితం వేసిన మెటల్ రోడ్డు కూడా పూర్తిగా శిథిలమై



డొంక రహదారిలా ఉన్న దారినే రహదారిగా వాడుకుంటున్న గ్రామమే నల్లబండబోడు. అసలే 'ఆదివాసి పల్లె' అక్షరాస్యత అంతంత మాత్రమే. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పల్లెనుండి ఏకలవ్య పాఠశాలకు ఎంపికై అక్కడనుండి క్రీడలలో స్వతఃసిద్ధంగా తనకున్న నైపుణ్యంతో, తల్లిదండ్రులు తాతల ప్రోత్సాహంతో పాఠశాల క్రీడల్లో తన నైపుణ్యం కనబరుస్తూ బంగారు పతకం సాధించిన ముక్తి మాశ్రేఖకు, మండలానికి చెందిన వారే కాకుండా జిల్లా స్థాయిలో పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**– పాఠశాల నుండి ...** గోల్ మెడల్ విజేత మశ్రేఖ ఒకటి నుండి 5వ తరగతి వరకు నల్లబండబోడు పాఠశాలలోనే విద్యనభ్యసించింది. అనంతరం ఏకలవ్య పాఠశాలలో చేరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో డిసెంబర్ లో జరిగిన 2022 జాతీయ ఏకలవ్య పాఠశాలల క్రీడా పోటీలలో 'లాన్ టెన్నిస్ ' విభాగంలో నల్లబండబోడుకు చెందిన మశ్రేఖ దమ్మపేట మండలం గండుగులపాడు ఏకలవ్య పాఠశాల నుండి గోల్ మెడల్ కైవసం చేసుకుంది. కనీసం రహదారి సౌకర్యం కూడా లేని గ్రామం నుండి, గ్రామాలకు పరిచయం లేని లాన్ టెన్నిస్ విభాగంలో జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో బంగారు పతకం సాధించడం పట్ల మండల ప్రజానీకం తోపాటు జిల్లాలో పలువురు 'మశ్రేఖ'ను అభినందిస్తున్నారు. గోల్ మెడల్ విజేత మశ్రేఖ భవిష్యత్తులో ఎన్నో పతకాలు సాధించాలని, జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

## విశ్వకర్మలను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**– విశ్వకర్మలకు రాష్ట ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ కల్పించాలి – విశ్వకర్మల మండల అధ్యక్షులు గుంతోజు శివ**



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మలను గుర్తించినందుకు ఆళ్లపల్లి విశ్వకర్మల మండల కమిటీ అధ్యక్షులు గుంతోజు శివ కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల విశ్వకర్మ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంట్ బడుగు బలహీన వర్గాల పక్షాన శ్రమజీవులను శ్రామిక జీవులను ఉత్పత్తి కు గివి విలాలను ఉత్పత్తి సంస్థలు గా మార్చడానికి ఇఋ విశ్వకర్మ కౌన్సిల్ యోజన పథకాన్ని తీసుకురావడం చాలా ఆనందదాయకం ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నది ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు జరిగినట్లయితే గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఏర్పడడానికి అవకాశం ఉన్నది ఈ దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అలాంటి పల్లెల్లో చేతివృత్తులకు పూర్వ వైభోగం తీసుకురావడానికి ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశం గా చేతివృత్తుల కుటుంబాలు భావిస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టినటువంటి భారత పార్లమెంట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ప్రతి ఒక్క విశ్వకర్మ వారి వారి నైపుణ్య ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పుకొని ఆర్థికంగా ఎదగడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుంది అని భావిస్తున్నాం. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆర్థిక స్థితి మంతులుగా ఎదగడానికి ప్రయత్నం చేయాలని విశ్వకర్మ సమాజాన్ని కోరుతున్నాం, ఈ విషయాన్ని ప్రతి ఒక్క విశ్వకర్మ బంధుమిత్రులు గుర్తించి వారు సాధ్యమైన మేర వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగడానికి ప్రయత్నం చేయాలని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మండల ఉపాధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి కోనేటి వీరభద్రా చారి, కమిటీ సభ్యులు గుంతోజు శ్రీనివాస్, గుంతోజు సద్గుణ చారి, గుంతోజు మధుసూదనాచారి, సత్యమోజ పరమేష్, సతీష్, వినోద్, అంజయ్య శంకర భక్తుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ శిక్షణా మేనేజర్ పదవి భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
జిల్లా కేంద్రంలోని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణా కేంద్రంలో ప్రాంతీయ శిక్షణా మేనేజర్ పదవి భర్తీకి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ, సాయంత్రం 5.00 గంటల (శుక్రవారం) లోపు ధరఖాస్తును ఐడిఓసి లోని జిల్లా రెవిన్యూ అధికారి, ఖమ్మం వారికి సమర్పించాలని ఆయన తెలిపారు. ఇట్టి పదవికి ప్రభుత్వ సర్వీసులో గెజిటెడ్ అధికారిగా రిటైర్ అయి, 65 సంవత్సరాల వయస్సు లోపు వారు అర్హులని ఆయన అన్నారు. దరఖాస్తు లో విద్యార్హతలు, పూర్వపు అనుభవం, వయస్సు, కులము, స్థానికత తదితర వివరాలు పొందుపర్చాలన్నారు. నియామకం వ్రాత పరీక్ష ద్వారా జరుపబడుతుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు ఫారం ఐడిఓసి లోని జిల్లా కలెక్టర్, ఖమ్మం కార్యాలయం నుండి పొంది, నిర్ణీత గడువులోగా జిల్లా రెవిన్యూ అధికారికి సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హాత్ సే హాత్ పాదయాత్ర జయప్రదం చేయండి



**మణుగూరు, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై హాత్ సే హాత్ పాదయాత్ర చేయబోతున్నారని మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురజాల గోపి తెలిపారు.ఆదివారం మండలంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 6వ తేదీ ములుగు సమ్మక్క–సారక్క గుడి వద్ద నుంచి హాత్ సే హాత్ పాదయాత్ర మొదలుకాబోతున్నదని తెలియజేశారు.పాదయాత్రకు సంబంధించి ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి షెడ్యూల్ కూడా ఇచ్చారని తెలిపారు.దీంతో ఇప్పటికే రేవంత్ రెడ్డి పాదయాత్ర గురించి ప్రకటన కూడా చేశారని ఆయన గుర్తు చేశారు.ప్రజా సమస్యల పై రేవంత్ రెడ్డి చేస్తున్నపాదయాత్రను పినపాక నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యర్తలు,అభిమానులందరు విజయవంతం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచి రాష్ట్రంలో పేద ప్రజల ప్రభుత్వం ఏర్పడుతుందని ఈసందర్బంగా ప్రజలకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ ముక్కెర లక్ష్మణ్,మండల ఇంచార్జ్ షరీఫ్ నూరుద్దీన్,గొల్ల సాంబయ్య,మోహన్ నాయక్,కిషన్ నాయక్,డెవిల్ సత్తి,కంప రవి,గురజాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి అపూర్వ స్పందన



**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో స్థానిక కేఎస్పిరోడ్లో శ్రీ భాగ్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్య శిబిరంలో వైద్య పరీక్షల అనంతరం పలువురికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎంబిబిఎస్,ఎంఎస్ ఆర్థోపెడిక్ డాక్టర్ సురేష్ పాడ్యా యండి,జనరల్ డాక్టర్ శంకర్,డిజిఓ గైకనాలజిస్ట్ డాక్టర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ డాక్టర్ సురేష్ పాడ్య మాట్లాడుతూ. ప్రస్తుతం వైద్యం ఖరీదైన సమయంలో పేద, మధ్య తరగతి కుటుంబాలు.దాతల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు.ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో పుర అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు.పేద మధ్యతరగతి ప్రజల కోసం భవిష్యత్తులో మరెన్నో ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు

# అపూర్వ కలయికగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కారేపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 -94 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కారేపల్లి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థి శ్రీనివాస బుక్ స్టాల్ కారేపల్లి ప్రొప్రైటర్, టిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనం ఆద్యాంతం ఆహ్లాదకరంగా, చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా సాగింది. సుమారు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం పాఠశాల ఆధారంగా తమ యొక్క పదవ తరగతి సమయంలో ఉన్న స్మృతులన్నీ గుర్తుకు తెచ్చుకోవడంతో ఆనందంగా గడిపారు.ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులు ఆనాటి చిలిపి పనులను గుర్తుకు తెచ్చుకుంటూ సరదాగా నవ్వుకున్నారు. అంతకుముందు కారేపల్లి హై స్కూల్ ముందు ఉన్న మెయిన్ రోడ్డు ఆవరణలో తమ గురువులు, చిన్ననాటి స్నేహితులు కలిసి మొక్కలు నాటారు. త్వరలోనే హైస్కూల్ ముందు ప్రహరీ కి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో గార్డెన్ ఏర్పాటు చేసి , తాము చదువుకున్న స్కూలు ఆకర్షణయంగా, ఆహ్లాదకరమైన వాతావరణం కనబడే విధంగా గార్డెన్ ఏర్పాటు చేసి, మా బడి రుణం తీర్చుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిల్లి వెంకటేశ్వర్లు, పాలిక సారయ్య, సికిందర్, శైలజ, ప్రమీల ఇంద్రాణి, హరి, శంకర్, ఉమామహేశ్వరరావు, రత్నం, యాకూబ్ కడారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న మల్లు నందిని



**మధిర, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**
మధిర పట్టణంలో ఆదివారం శ్రీ మృత్యుంజయస్వామి వారి దేవస్థానములో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో సీఎల్పీ నేత, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ మల్లు నందిని శాలువలతో సత్కరించింది, తర్వాత మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, రంగా హనుమంతరావు దంపతులు,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అద్దంకి రవికుమార్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తల్లాడ, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**
తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978-79 సంవత్సరాల లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు, నాలుగు దశాబ్దాలు అనంతరం విద్యాసించిన వారంతా చదువులమ్మ గుడిలో చేరి జ్ఞాపకాలు దొంతరలు వారిని కమ్మి వేశాయి, తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞాన సౌరబాలు సుగం దాలు వెదజల్లాయి, గురువులతో పెనం వేసుకున్న నాటి అనుబంధాలు హత్తుకుపోయాయి ఉదయం నుండి సాయంత్రం వరకు పాత జ్ఞాపకాలను మననం చేసుకుంటూ ఆనాడు ఆ డిన ఆటలు పాటలు, గుర్తు చేసుకుంటూ ఆ రోజంతా పులకించిపోయారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలు అనంతరం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించాలని ఒకరికొకరు అండగా నిలవాలని ఆకాంక్షించారు, విశ్రాంత డిఎస్పి మిట్టపల్లి వాస్తవ్యులు మహమ్మద్ అలీ, ఎంపీడీవో, ఎండిఓ నవాబ్ పాషా , జిల్లా ట్రెజరీ అధికారి తొండపు వెంకటేశ్వర్లు, కళ్యాణ వెంకట్ నారాయణ, నాసకోని సురేష్, బుస కృష్ణారావు, డి వెంకట్రామయ్య, విజయ, సులోచన తదితరులు పాల్గొన్నారు, తమకు విద్యాబుద్ధులు నేర్పిన జంపాల సత్యనారాయణ, బి శేష భూషణం, రామానుజా చార్యులు, రంగారావు, లను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు,

# ఆటలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయి



**పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పాల్వంచ మండలంలోని నాగారం గ్రామంలో 10 పంచాయతీల పరిధిలో అంబేద్కర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ పొంగులేటి యువసైన్యం నాయకుడు ధర్మసోత్ ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతులకు బహుమతులు అందించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయవాది శివారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆటలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహత పడతాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి టోర్నమెంట్లు మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని పొంగిలేటి యువసైన్యం నాయకులను కోరారు. టోర్నమెంట్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ టోర్నమెంట్ లో మొత్తం 22 జట్లు పాల్గొని.8 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించారు.క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి.12016.రూపాయలు న్యాయవాది శివారెడ్డి చేతుల మీదుగా దంతుల బోర టీం కి అందజేయడం జరిగింది.ద్వితీయ బహుమతి అంబేద్కర్ టీంకు 6000 రూపాయలు అయిలపాక శ్రీను చేతుల మీదుగా విజేతకు అందజేయటం జరిగింది.మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విజేతకు 1116 రూపాయలు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ బహుమతులను స్పాన్సర్ చేసిన వారు ఉపేందర్ పి ఎస్ ఆర్ యూత్ మరియు ఐలపాక శ్రీను కుమారుడు పవన్ కళ్యాణ్ జ్ఞాపకార్థంగా అందించారు ఈ కార్యక్రమంలో న్యాయవాది శివారెడ్డి,మల్లెల మనోహర్,రెడ్డి మల్ల పులి రాజు,కాటారపు బ్రహ్మ కేసు పాక రవి, బింగి ఏసు ఉపసర్పంచ్ తోకల లింగం తదితరులు పాల్గొన్నారు

# రావూరి శ్రీనివాసరావుని పరామర్శించిన ఎంపీ నామ



**మధిర టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**
బీఆర్ఎస్ పార్టీ మధిర మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు కి ఇటీవల హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు శస్త్రచికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న రావూరి శ్రీనివాసరావుని ఆదివారం మధిర లో వారి నివాసానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు, ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజులు వెళ్లి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు కోట వెంకటకృష్ణ, వార్డు కౌన్సిలర్ యన్నం శెట్టి అప్పారావు,మరియు ప్రజాప్రతినిధులు, బీ ఆర్ యస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**కూసుమంచి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాల లో భాగంగా. కళ్యాణవోత్సవములో ఎమ్మెల్యే కందాళ దంపతులు పాల్గొన్నారు. జీళ్ళచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర్ల స్వామి కళ్యాణ మహోత్సవము కార్యక్రమంలో పాల్గొని. వేద పండితుల ఆశీర్వాదం తీసుకొని. పాలేరు ప్రజలు ఆ భగవంతుని ఆశీస్సులతో ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండా సత్యం, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీటీసీ అంబాల ఉమా-శ్రీను, చైర్మన్ బోడు నరేందర్ ,మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య. సర్పంచులు, ఎంపీటీసీలు . మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మడుపల్లి వినాయకుడి గుడిలో అన్నదానం



**మధిర, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**
మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో ఆదివారం వినాయకుడి గుడి 14వ వార్షికోత్సవం వేడుకలును పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి విద్యాలత దంపతులు చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అనేక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## – ఎమ్మెల్యే రేగా కాంతారావు పిఏ హరికృష్ణకు వినతి అందజేత



**మణుగూరు, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ ఉప్పతల నరసింహారావు డిమాండ్ చేశారు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు క్యాంప్ కార్యాలయంలో పిఏ హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఇస్తున్నట్లుగానే జీఓ నెం. 60 ప్రకారం ర్భా 15,600 లు, కారోబార్, బిల్ కలెక్టర్లలకు ర్భా 19,500 అమలు చేయాలని కోరారు 2023 ఫిబ్రవరి 3 నుండి జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో మా సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యేలను కోరారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు మోడీ నిర్ణయించిన కనీస వేతనం రోజుకు రూ.178 లు మాకొద్దు. కనీస వేతనం నెలకు రూ. 26,000 లుగా నిర్ణయం చేసి అమలు చేయాలన్నారు జీఓ నెం. 60 ప్రకారం మున్సిపల్ సిబ్బందికి చెల్లిస్తున్నట్లుగానే గ్రామపంచాయితీ కార్మికులకు రూ.16,500లు, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ. 19,500లు, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,750ల వేతనాలు చెల్లించాలన్నారు యాక్ట్ 2/94ను రద్దు చేసి, పంచాయితీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలన్నారు.బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారువారిని అసిస్టెంట్ కార్యదర్శులుగా నియమించాలన్నారు .ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు జీఓ నెం. 51ని సవరించాలన్నారు మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు మల్టీపర్పస్ విధానం ద్వారా నియమించబడిన కార్మికుడు ,కార్మికురాలు చనిపోతే వారి కుటుంబంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు పంచాయితీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు .పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలన్నారు పోస్టాఫీసు ద్వారా ఇన్సూరెన్సును ప్రభుత్వమే అమలు చేయాలన్నారు పంచాయితీ కార్మికులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు, ఇళ్ళ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5,50,000లు ఆర్థిక సహాయం చేయాలన్నారు దళిత బంధు పథకాన్ని పంచాయితీ సిబ్బందికి ప్రాధాన్యత ఇచ్చి అమలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వై రంగయ్య ఎం రమేష్ పి వీరన్న వి మణమ్మ సదానందం ఏ సురేష్ డి శంకర్ వెంకన్న శివ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుంజయ స్వామి వారి దేవస్థానంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

## – ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ నామ



**మధిర టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**
మధిర పట్టణంలోని వైరా నది ఒడ్డున ఉన్న మృత్యుంజయ స్వామి వారి (శివాలయం) దేవస్థానంలో ఆదివారం జరిగిన ధ్వజస్తంభ మరియు ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు , ఖమ్మం జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు దంపతులు పాల్గొని ప్రతిష్ట అనంతరం ఆలయంలో స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అలానే అక్కడ ఏర్పాటు చేసిన హోమం వద్ద కూడా పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో వారి వెంట పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనేక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# పొంగులేటి వర్గీయులపై బహిష్కరణ వేటు

## – జూలూరుపాడు సొసైటీ చైర్మన్, వెంగన్నపాలెం ఎంపిటిసిల బహిష్కరణ

**కొత్తగూడెం/జూలూరుపాడు, ఫిబ్రవరి 5 (మనం ప్రతినిధి) :**
మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులుగా ఉంటున్న పార్టీ నాయకులపై జూలూరుపాడు మండల బిఆర్ఎస్ పార్టీ వేటు వేసింది. ఈ మేరకు ఆదివారం జూలూరుపాడు మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పొన్నెకంటి సతీష్ కుమార్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఖమ్మంలో మాజీ ఎంపీ పొంగులేటి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పై వ్యక్తిగతంగా దూషణలకు పాల్పడుతూ, పార్టీ నియమావళికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి, అందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి పార్టీ అనుమతి లేకుండా హాజరైనందుకు ఈ చర్యను పార్టీ తీవ్రంగా పరిగణించింది. దీనిని తీవ్ర క్రమశిక్షణా రాహిత్య చర్యగా భావించి, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ళ వెంకటరెడ్డి, వెంగన్నపాలెం ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింత జగన్నాథం, ధరావత్ రాంబాబు, బి హత్తిరాంలను ఆదివారం నుండి టిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్టు సతీష్ కుమార్ తెలిపారు.

# సామియో ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ...



**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :**
సామియో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రగ్గుల పంపిణీ చే శా ం ి . ఈ సందర్భంగా సామియో అధ్యక్షుడు ఉరడీ విజయ రెడ్డి మాట్లాడుతూ సామియో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ఏదులాపురం,ముత్తగూడెం,ఎం.వెంకటయపాలెం, పల్లెగూడెం,కాచిరాజు గూడెం,తాల్లేసు తండా, మద్దులపల్లి,అరేంపుల గ్రామాలలో ఇప్పటివరకు 300 రగ్గులను వృద్ధులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం చలికాలంలో పేదలకు రగ్గుల పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ రగ్గుల పంపిణీకి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామియో సభ్యులు పొన్నెకంటి అనిష్,ప్రముఖ న్యాయవాది పొన్నెకంటి నరసింహారావు,సెవెన్ డేస్ అకాడమీ అధినేత గడ్డం సిద్దు,చక్రవర్తి,పవన్ రెడ్డి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలి

## – టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు




**మధిర, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):**
ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఆదివారంజిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మధిర డివిజన్ కార్యాలయము నందు జరిగిన మధిర డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.దాదాపు ఏడున్నర సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలకు అనుమతి ఇచ్చిందని,దీనిని యు టి ఎఫ్ స్వాగతిస్తుందన్నారు. ఈ బదిలీలను ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలు పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన చెక్షిప్ బదిలీలకు తెరలేపటం శోచనీయమని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అక్రమ బదిలీలను ఆపి జరుగుతున్న పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పదోన్నతుల సీనియారిటీ జాబితాలో అనేక తప్పులు దొర్లుతున్నాయని.. వాటిని అధికారులు సునిశితంగా పరిశీలించి అర్హులకు న్యాయం జరిగే విధంగా తద్వారా పదోన్నతులు సక్రమంగా జరిగే విధంగా చూడాలని పారుపల్లి నాగేశ్వరరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిన పండిట్ / పిఈటీ పోస్టుల కు పదోన్నతులు కల్పించి రాష్ట్రవ్యాప్తంగా పండిట్/ పిఈటీ ల ఆందోళనను రాష్ట్ర ప్రభుత్వం విరమింప జేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో మధిర, ఎర్రుపాలెం మండలాల అధ్యక్షు లు ఏ. వినోద్ రావు, బి. నాగరాజు, మధిర మండల ఉపాధ్యక్షులు ఇ. వీరయ్య, పూర్వ జిల్లా కార్యదర్శి మరియు సీనియర్ నాయకులు ఆర్. లక్ష్మణరావు, కోశాధికారి యస్.కె. లాల్ అహ్మద్, కార్యదర్శులు యస్.కె. ఇబ్రహీం, డి.భాస్కరరావు, వి. కొండలరావు , ఆడిటర్ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసిలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి



**కారేపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** వైరా నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాల్లో ఆదివాసి సమాజం కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి లో రాం ప్రసాద్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో ఏజెన్సీ మూడు మండలాలు ఉన్నాయని, వారందరి సౌలభ్యం కోసం ఆయా మండలాల్లో ప్రభుత్వమే కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలన్నారు. కారేపల్లి, ఏన్కూరు, జూలూరుపాడు మండలాల్లో సుమారుగా 30000 ఆదివాసి ఓటు బ్యాంకు ఉందని వారందరినీ కేవలం ఓట్ల కోసం మాత్రమే వినియోగించుకుంటున్నారని వారి సౌకర్యం కోసం ఏం చేశారు ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా ఆదివాసీలు మాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కమ్యూనిటీ హాల్ ఉంటే అయినా గుర్తింపు వస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మూడు మండలాలు సమన్వయ కమిటీ ఆదివాసీలు తెల్లం నరసరావు, వాసం శ్రీకాంత్, ఈశాల రాంబాబు, మడి రవి, మహేష్, తోలం నరసరావు తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న బిపి, షుగర్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## –మేఘ శ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్

## –బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో విజయవంతంగా క్యాంపులు.



**బోనకల్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** ఆధునిక జీవన ప్రపంచంలో రక్తపోటు, డయాబెటిస్ సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయని, పెరుగుతున్న బిపి, షుగర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేఘ శ్రీ హాస్పిటల్స్ వైద్యులు టి పవనకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పిటల్స్ లో ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో సిపిఐ నాయకులు, అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోటీప్రపంచంలో నిత్యం ఎదురవుతున్న సవాళ్లు, కాలంతో పోటి పడుతూ క్షణం తీరిక లేకుండా గడిపే పరిస్థితి, మానసిక విశ్రాంతి పూర్తిగా కరువై అనారోగ్యాల్ని కొనితెచ్చుకుంటున్నారన్నారు. ప్రస్తుతం రక్తపోటు, షుగర్ అనేవి చాలా సాధారణంగా మారిపోయాయని, కేవలం నగరాలు, పట్టణాలే కాకుండా పల్లెల్లోనూ ఈ సమస్యలు వెంటాడుతున్నాయని తెలిపారు. ఇదే ఇప్పుడు ఆందోళన కారణమవుతోందని, ప్రతి 10 మందిలో ఒకరికి బిపి, 30 ఏళ్లు నిండిన ప్రతి 8 మందిలో ఒకరికి షుగర్ ఉంటున్న పరిస్థితి ఉందంటే ... ఈ సమస్యలు తీవ్రత అర్థం చేసుకోవచ్చన్నారు. గ్రామాల్లో 26 శాతం, పట్టణాల్లో 30 శాతం మంది బిపి బాధితులున్నారని, అదేవిధంగా షుగర్ విషయానికొస్తే పల్లెల్లో 19 శాతం, పట్టణాల్లో 24 శాతం షుగర్ బాధితులున్నారని తెలిపారు. అదే సమయంలో చాలా మంది కేవలం అవగాహన లేక, నిర్లక్ష్యంతో మాత్రమే ఈ రెండు ప్రమాదకరం జబ్బుల్ని నియంత్రించుకోలేకపోవడం వల్ల గుండె, పక్షవాతం బారిన పడి జీవితాన్ని దెబ్బతీసుకుంటున్నారన్నారు. శారీరక శ్రమ తప్పనిసరిగా ప్రతి ఒక్కరిగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, గార్లపాడు ఎంపిటిసి ముక్కపాటి అప్పారావు, సిబ్బంది యంగల గిరి, పండగ గోపి, ఇవాంజిలిన్ పాల్గొన్నారు.

# సిఐటియం పోరాటాల ఫలితంగానే వేతనాల పెంపు

## – 12న అభినందన సభను జయప్రదం చేయండి : సిఐటియు



**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 5 (మనం ప్రతినిధి) :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని, సిఐటియు చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 1000 రూపాయలు నుండి 3 వేలకు పెంచిందని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి. పద్మ , ఎస్ డి సుల్తానా అన్నారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం జీవో ను విడుదల చేయడంపట్ల సీఐటీయు తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో అప్పులు తెచ్చి వంటలు చేసి పెడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాల ఫలితంగా గత సంవత్సరం అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించి అమలు చేయలేదని అన్నారు . గత సంవత్సరము నుండి జీవో విడుదల చేసి అమలు చేయాలని సిఐటియు చేసిన పోరాటాల ఫలితంగా శనివారం జీవో విడుదల చేసిందని అన్నారు. జీవో విడుదల చేయడం పట్ల సిఐటియు తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ జీవోను గత సంవత్సరం అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుండి అమలు చేస్తూ ఏరియర్స్ తో సహా చెల్లించాలని కోరారు. వేతనాల పెంపు జీవో కోసం పోరాటాలు చేసిన మధ్యాహ్న భోజన కార్మికుల అభినందన సభలు అన్ని మండల, కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 12 న సీఐటీయూ జిల్లా కార్యలయంలో

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**బూర్గంపాడు, జనవరి 5(మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక లో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అన్వర్ పాషా (25) అనే యువకుడు శనివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఆదివారం ఉదయం అన్వర్ పాషా ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో చుట్టుపక్కల వాళ్ళు కిటికీలోంచి చూడగా ఉరివేసుకున్నట్లుగా తెలుసుకొని తలుపులు పగలగొట్టి పోలీసులకు సమాచారం ఇచ్చారు సమాచారం అందుకున్న బూర్గంపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆత్మహత్యకి సంబంధించి వివరాలు తెలియాల్సివుంది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు.....

## ఎంపీపీ సహా పదిమంది బహిష్కరణ...

**కొణిజర్ల ఫిబ్రవరి 5 (మనం న్యూస్ ):** ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం లో బిఆర్ఎస్ పార్టీనుండి పలువురు నాయకులను క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఆదివారం బహిస్కరించినారు. ముఖ్యమంత్రి కేసీర్ పై వ్యక్తిగతంగా దూషణలు చేయడమే కాకుండా,పార్టీ నియమావళికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలకు ఇతర కార్యక్రమాలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి అందుకు ఏర్పాటు చేసిన మీటింగ్ కు పార్టీ అనుమతి లేకుండా హాజరవుతుండడంతో విషయాన్ని నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణ చర్యలకు విగాతం కలిగిస్తున్నందున వారి ప్రవర్తన తీవ్ర క్రమశిక్షణ రాహిత్య చర్యలు గా భావించి వారిని ఆదివారం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరించడం అయినదని స్థానిక కొణిజర్ల మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వై చిరంజీవి ఓ ప్రకటనలో తెలిపినారు. బహిష్కరించబడిన వారు.. కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు,రాయల పుల్లయ్య,కొనకంచి మోషే, కనగంటి రావు,బండారు శ్రీను ,గుండ్ల కోటేశ్వరరావు ఉన్నారు.కొందరు నాయకులు పార్టీ పదవులు నామినేట్ పదవులు అనుభవించుచున్నారు అట్టి పదవులు కూడా రద్దు చేయడమైనదని స్థానిక కొణిజర్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వై చిరంజీవి తెలిపడంతో ఒక్కసారిగా రాజకీయ వేడి మొదలైనది.

# బాలిక హక్కుల పట్ల మరింత చైతన్యం రావాలి

## ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ గుమ్మడి గాంధీ



**పినపాక, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అవకాశాలను అవగాహన చేసుకుంటేనే ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరని పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. బాలికల సంరక్షణ ఆరోగ్యం, విద్య, స్వీయ రక్షణ , తదితర అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో బాలికలు, మహిళ లకు ఎదురవుతున్న చీదరింపులు, ఆకతాయిల నుంచి పొంచి ఉన్న ప్రమాదాలు ఎదుర్కొనేందుకు బాలికలు వివేచనతో, మనోధైర్యంతో ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వాయిస్ ఫర్ గరల్స్ అవగాహన కార్యక్రమం ప్రభుత్వం అన్ని పాఠశాలలో కళాశాలలో నిర్వహించడం ద్వారా బాలికల్లో మరింత అవగాహన పెంచేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కొమరారం ను మండల కేంద్రంగా ప్రకటించాలని రిలే నిరాహార దీక్ష

## దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన బీఎస్పీ



**ఇల్లందు, ఫిబ్రవరి 5(మనం న్యూస్) :** ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆదివారం బి.ఎస్.పి పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొమరారంను కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 వ తారీకు నుంచి కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను ఐదవ రోజైన ఆదివారం బీఎస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాస్ , బీఎస్పీ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షులు అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ నాయక్ , నియోజకవర్గ కన్వీనర్ పోలిమాటి జ్ఞాన సుందరం , ఇల్లందు నియోజకవర్గ నాయకులు కాంపాటి నరేష్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలపడం జరిగింది అని వారు పేర్కొన్నారు. ప్రజాపంథా పార్టీ తీసుకున్నటువంటి ఈ నిర్ణయం ప్రశంసనీయమని కొనియాడారు. కొమరారం కేంద్రంగా నూతన మండలం , ఇల్లందు రెవిన్యూ డివిజన్ చేయడం న్యాయమైన డిమాండ్ అని వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి కాంపాటి కిరణ్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు అజ్మీర వెంకన్న, కొమరారం ఎంపీటీసీ అజ్మీర బిచ్చ, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా కొమరారం గ్రామ కార్యదర్శి వాంకుడోత్ శంకర్, వార్డ్ మెంబర్స్ ఎలుగు శాంతారావు, భూక్య పాషా, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు కోరం ముతక్క, ప్రజా పందా ప్రాంతీయ కమిటీ నాయకుడు గుగులోత్ ఈరన్న, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భాగ్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 5 (మనం న్యూస్) :** ఆదివారం శ్రీ భాగ్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ భాగ్య హాస్పిటల్ డాక్టర్లు ఆర్థోపెడిక్ ఎండి.ఎమ్మెస్.డాక్టర్ సురేష్ పాడ్య,ఎండి జనరల్ డాక్టర్ శంకర్, డి.జి.ఓ గైకనాలజిస్ట్ డాక్టర్ భాగ్యలక్ష్మి కె ఎస్ పి రోడ్ లో ఉన్న వారి హాస్పటల్ నందు నిర్వహించారు. పేషెంట్లకు చెకప్,టెస్టులు,నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ శ్రీ భాగ్య హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా క్యాంపు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఇంత మంచి కార్యక్రమం ఇప్పుడు ఉన్న పరిస్థితులలో చాలా అవసరం అన్నారు.వైద్యం కోసం ఎంతోమంది మధ్యతరగతి వారు డబ్బులు లేక హాస్పిటల్స్ కి వెళ్లలేని వారు వైద్యం కోసం ఎదురుచూస్తున్నారన్నారు దీనివలన ఎందరో పేషెంట్స్ కి ఉపశమనం కలుగుతుందని ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఇంకా ఎన్నో చేయాలి అని వారు కోరారు.ఈ క్యాంపు ప్రారంభోత్సవమునకు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, మరియు డాక్టర్ సోమరాజు దొరా,ఎండి.జనరల్ సర్జన్, డాక్టర్ శంకర్,చిల్డ్రన్ స్పెషలిస్ట్ కోర్ర శ్రీ యాదవ్,పొట్రు లక్ష్మీనారాయణ రెడ్డి,రాధా, గౌరీ శంకర్ హాస్పిటల్ మేనేజర్ భీమన్న, పాల్గొన్నారు